పార్ట్‌టైమ్ పేరుతో ..టోకరా

సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో టెలిగ్రామ్‌లో వచ్చిన మెసేజ్‌కు స్పందించిన ఒక గృహిణి సైబర్‌నేరగాళ్ల వలలో చిక్కి రూ.14 లక్షలు పోగొట్టుకున్నది. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన బాధితురాలికి టెలిగ్రామ్‌లో ఓ మెసేజ్ వచ్చింది. పార్ట్‌టైమ్ ఉద్యోగం ఉన్నది, సబ్‌స్క్రైబ్ చేసి, గూగుల్ మ్యాప్స్‌లో రెస్టారెంట్స్ లింక్ చేయాలని సూచించి, ఒక లింక్‌ను పంపించారు. బాధితురాలు తొలుత కొన్ని రెస్టారెంట్స్ మ్యాప్స్ లింక్ చేసి, ఆ స్క్రీన్ షాట్స్ పంపించింది. బాగా పనిచేశారంటూ బాధితురాలిని మెచ్చుకుంటూ రూ.150 ఆమె ఖాతాలోకి పంపించారు. ఆ తరువాత ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలంటే మీరు కొంత మొత్తంలో డిపాజిట్ చేయాలని, మంచి లాభాలొస్తాయంటూ నమ్మించారు. బాధితురాలు వారి మాటలు నమ్మి తొలుత కొంత డబ్బు పెట్టుబడిగా పెట్టడంతో.. మీకు లాభం వచ్చిందంటూ తక్కువ మొత్తంలో రిటర్న్ ఇచ్చారు. ఆ తరువాత మరింత డబ్బు పెడితే మరిన్ని లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా రూ.14.05 లక్షలు పెట్టుబడిగా పెట్టించి మోసం చేశారు. బాధితురాలు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

లారీ డ్రైవర్ హత్య

బండ్లగూడ,జూన్ 9: స్నేహితుల చేతిలో ఓ లారీ డ్రైవర్ హత్యకు గురయ్యాడు. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి కథనం ప్రకారం.. సులేమాన్ నగర్ ప్రాంతానికి చెందిన లాయిక్ (30) లారీ డ్రైవర్. శనివారం అర్ధరాత్రి ముగ్గురు స్నేహితులతో కలిసి మద్యం తాగేందుకు పిల్లర్ నంబర్ 258 వద్దకు వెళ్లారు. తాగిన మత్తులో మద్యం సీసాలు పగుల గొట్టి లాయిక్ గొంతుకోసి హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. పాత పగ నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పోకిరీలపై షీ టీమ్స్ నిఘా

- వేధింపులపై మౌనం వద్దు
- షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

సిటీబ్యూరో, జూన్ 9 (నమస్తే తెలంగాణ): రద్దీ, పర్యాటక ప్రాంతాలపై షీ టీమ్స్ దృష్టి పెట్టాయి. ఈ ప్రాంతాల నుంచే ఎక్కువగా ఫిర్యాదులు అందడంతో నిఘాను పెంచాయి. అదేవిధంగా.. బస్టాప్‌లు, పార్కులు, విద్యా కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నారు. విద్యా సంస్థల ప్రారంభంతో షీ టీమ్స్ నిఘాను మరింతగా పెంచాల్సిన అవసరం ఉంటుంది. అయితే, తగిన సిబ్బంది లేకపోవడంతో ఆశించిన మేరకు షీ టీమ్స్ దూకుడు ప్రదర్శించడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి.

కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్

ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిఘా పెట్టి రెడ్ హ్యాండ్‌గా పట్టుకుంటున్నాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో ఆకతాయిలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. కౌన్సెలింగ్‌కు తల్లిదండ్రులు కూడా హాజరుకావడంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలు చేసిన తప్పు తెలుసుకొని అక్కడే వారిని మందలిస్తున్నారు. కౌన్సెలింగ్‌తో మారని పోకిరీల నేర తీవ్రతను బట్టి కేసులు నమోదు చేసి కోర్టు ఎదుట హాజరు పరుస్తున్నారు. ఒకటి కంటే ఎక్కువ సార్లు పట్టుబడి.. కేసులు నమోదైన పోకిరీలు జైలుకు వెళ్లేలా చేస్తున్నారు.

రెడ్ హ్యాండెడ్‌గా...

రద్దీగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతున్న పోకిరీలపై నిఘా పెట్టిన షీ టీమ్స్... ఆకతాయి చేష్టలపై వీడియో చిత్రీకరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటారు. పండుగలు, వేడుకల సమయాల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వినాయక నిమజ్జనోత్సవాల సందర్భంగా పోకిరీలు వందల సంఖ్యలో పట్టుబడుతున్నారు. పట్టుబడ్డ అకతాయిల మైండ్‌సెట్, నేర తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు ముగుస్తున్నాయి. విద్యా సంస్థలు తిరిగి ప్రారంభమవుతున్నాయి, బస్టాప్‌లు, మెట్రో స్టేషన్ల వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో ఆకతాయిల చేష్టలు పెరిగే అవకాశం ఉంది. విద్యా సంవత్సరం ఆరంభంలోనే షీ టీమ్స్ దూకుడుగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. షీటీమ్స్ దూకుడు పెంచడంతో ఆకతాయిల్లో భయం ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. అయితే, షీ టీమ్స్‌కు తగిన సిబ్బంది కూడా లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నారని తెలిసింది.

సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు..

షీ టీమ్స్‌కు నేరుగా వచ్చి ఫిర్యాదు చేసే వారితో పాటు వాట్సాప్, ఈ మెయిల్స్, ఫోన్ ద్వారా కూడా ఫిర్యాదు చేస్తున్నారు. ప్రతి ఫిర్యాదుపై షీ టీమ్స్ వెంటనే చర్యలు చేపడుతోంది. చాలా రోజులుగా ఇతరుల నుంచి వేధింపులు ఎదుర్కొంటున్న వారు నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. బాధితుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్న షీటీమ్స్ అధికారులు సత్వర చర్యలు చేపడుతున్నారు. బాధితులకు ధైర్యం నింపి, నేరగాళ్లపై చర్యలు తీసుకుంటున్నారు. బాధితులు ధైర్యంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదులు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. వేధింపులపై మౌనం వీడాలని.. షీ టీమ్స్ మీకు అండగా ఉంటాయి. అంటూ భరోసా ఇస్తున్నాయి.

ఆర్థిక లావాదేవీల వల్లే వ్యాపారి కిడ్నాప్

మిస్టరీని ఛేదించిన నార్సింగి పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న నార్సింగి ఏసీపీ రమణగౌడ్

మణికొండ, జూన్ 9: ఆర్థిక లావాదేవీల విషయంలో ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఆదివారం నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రమణ గౌడ్ వివరాలను వెల్లడించారు. కర్నూలుకు చెందిన శేషు వర్ధన్‌రెడ్డి (37) తన కుటుంబ సభ్యులతో కలిసి హైదర్షాకోట్‌లోని ఫోర్ట్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు. అతడు గోల్డ్, ఎలక్ట్రానిక్ వ్యాపారాలు చేస్తున్నాడు. అయితే, ఆర్థిక లావాదేవీల విషయంలో కర్నూల్‌కు చెందిన అందే క్రాంతికుమార్(36)తో విబేధాలు ఉన్నాయి. శేషు వర్ధన్‌రెడ్డి నుంచి క్రాంతికుమార్‌కు డబ్బులు రావాల్సి ఉంది. డబ్బులు అడిగిన ప్రతిసారి రేపుమాపు అంటూ దాట వేస్తున్నాడు. ఎన్ని రోజులైనా తనకు డబ్బులు ఇవ్వడని కక్ష పెంచుకున్న క్రాంతికుమార్.. ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కిడ్నాప్ చేసి.. బెదిరించి డబ్బులు తీసుకోవాలని తన స్నేహితుడైన కె. సందీప్ (36)కు విషయాన్ని తెలిపి సహాయం కోరాడు. ఈ నెల 8న రాత్రి నార్సింగి రోటరీ వద్ద శేషు వర్ధన్‌రెడ్డి తన వ్యాపార భాగస్వామి కారులో ప్రయాణిస్తున్నాడు. అప్పటికే కిడ్నాప్ చేసేందుకు మాటు వేసి ఉన్న క్రాంతికుమార్, సందీప్ కలిసి కారులో వేచి ఉన్నారు. శేషు వర్ధన్‌రెడ్డి రాగానే.. కారులోకి వెళ్లి పిడిగుద్దులు గుద్ది.. దాడి చేశారు. అలాగే, నిందితులు తమ కారులోకి ఎక్కించుకొని వెళ్లిపోయారు. ఈ ఘటనను స్థానికులు గమనించి 100 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించారన్నారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. వివరాలు సేకరించారు. శేషు వర్ధన్‌రెడ్డిని నిందితులు కర్నూలు వైపు తీసుకువెళ్తున్నారని స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల సహాయంతో గుర్తించిన పోలీసులు, ఆ మార్గంలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్‌లను అప్రమత్తం చేశారు. మహబూబ్‌నగర్ పరిధిలోని అడ్డాకుల టోల్ గేట్ వద్ద అడ్డాకుల పోలీసులు నిందితుల కారును పట్టుకుని విచారించారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేయాలి
- గోవిందాయిపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కడ్తాల్, జూన్ 9 : మండల కేంద్రంలో జరిగిన యువకుల హత్య కేసును త్వరగా విచారించేందుకు, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేసి నిందితులకు కఠిన శిక్ష విధించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 5న కడ్తాల్ సమీపంలోని బట్టర్‌ప్లై వెంచర్‌లోని విల్లాలో గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన శేషుగారి శివగౌడ్, గుండెమోని శివగౌడ్ దారుణ హత్యకు గురయ్యారు. కాగా, ఆదివారం కడ్తాల్ మండల పరిధి గోవిందాయిపల్లి గ్రామంలోని మృతుల కుటుంబ సభ్యులను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, స్థానిక నాయకులతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు హత్యకు గురికావడం విచారకరమని తెలిపారు. జంట హత్యలు జరగడం తెలంగాణ సమాజానికి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండే సమయానికి చేతికొచ్చిన కుమారులను కోల్పోవడంతో ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యలు యాదృచ్ఛికంగా జరగలేదని, పక్కా పథకం ప్రకారమే కక్ష తీర్చుకోవడానికి, యువకులను అడ్డు తొలగించుకోవడం కోసం చేశారని ప్రాథమికంగా సమాచారం అందుతున్నదని తెలిపారు. వాట్సాప్ గ్రూప్‌లో వేసిన ఫొటోలను తొలగించినందుకు, కసి తీర్చుకోవడానికి హత్యలు జరిగాయనే కోణంలో కాకుండా, దీని వెనకాల బలమైన రాజకీయ కారణాలు ఉండవచ్చని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని.. వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు.

ఈ ప్రాంతంలో మాఫియా సంస్కృతిని గతంలో తాను ఎప్పుడూ చూడలేదని, ఈ ప్రాంతంలో నయీం ముఠాకు సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని.. ఆ దిశగా పరిశోధన జరపాలని ప్రవీణ్‌కుమార్ పోలీసులను కోరారు. హత్యల వెనుక ఆ ముఠా మాజీ సభ్యుల హస్తం ఉన్నట్లు గ్రామస్తులందరూ తన దృష్టికి తీసుకువచ్చారని, దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కోరారు. ప్రశాంత వాతావరణం ఉండే ఈ ప్రాంతంలోని గ్రామాల్లో ఇలాంటి దారుణ హత్యలు జరగడం దారుణమని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన పంచాయితీలు జరగడం, వాటికి రాజకీయాలు తోడవడం, ఆధిపత్య పోరాటం, ఈ ప్రాంతంలోకి హత్యల సంస్కృతి రావడం విచారకరమన్నారు. ఇందులో నయీం ముఠా ఆనవాళ్లు కనిపిస్తున్నాయని, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, నిందితుల కాల్ డేటా పరిశీలించాలని కోరారు. నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ట్రయల్ పూర్తి చేసి, యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, నాయకులు వీరయ్య, తులసీరాంనాయక్, జ్యోతయ్య, పాండునాయక్, లాయక్‌అలీ, రఘు పాల్గొన్నారు.

యువకుడి బలవన్మరణం

మేడ్చల్, జూన్ 9 : వ్యక్తిగత కారణాలతో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బిహార్‌కు చెందిన సోదరులు సునీల్‌కుమార్, సిఖేంద్ర కుమార్ శామీర్‌పేట మండలం పరిధిలోని యాడారంలోని రామకృష్ణ రాజు వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తూ, అక్కడే ఉంటున్నారు. శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో భోజనం చేసిన తర్వాత సిఖేంద్ర కుమార్ తన తల్లితో ఫోన్‌లో మాట్లాడుతూ గొడవపడ్డాడు. ఫోన్ పెట్టేసిన తర్వాత గదిలోకి రాకుండా బయటే ఉన్నాడు. రాత్రి సమయంలో గదికి రాలేదు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించలేదు. ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో నిద్రలేచి మరోసారి వ్యవసాయ క్షేత్రంలో వెతకగా.. చింత చెట్టుకు తాడుతో ఉరేసుకున్నాడు. ఎవరిపైనా అనుమానం లేదని, వ్యక్తిగత కారణాల వల్లే తన అన్న ఉరేసుకున్నాడంటూ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

మెహిదీపట్నం, జూన్ 9: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆసిఫ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. గుడిమల్కాపూర్ శివాలయం పక్కన నివసించే సంతోష్ (22) కూలీ. ఆదివారం తెల్లవారు జామున తన ఇంట్లో తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

బస్సులో నుంచి పడి ఆర్టీసీ డ్రైవర్ మృతి

బాలానగర్ , జూన్ 9: ప్రమాదవశాత్తు బస్సులో నుంచి కింద పడిపోయిన ఆర్టీసీ డ్రైవర్ తలకు బలమైన గాయాలై దుర్మరణం చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఆర్సీపురంలోని శ్రీనివాసనగర్ కాలనీలో నివాసముండే రాజశేఖర్‌రెడ్డి (50) ఆర్టీసీ బస్సు డ్రైవర్. కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో పని చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం అతడు ప్రగతినగర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్లే బస్సులో ప్రయాణిస్తూ.. ప్రమాదవశాత్తు కేపీహెచ్‌బీకాలనీ అడ్డగుట్ట ప్రాంతంలో మెట్ల పైనుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజశేఖర్‌రెడ్డి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

'చేతుల్లో ఆరోగ్యం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ రాజారెడ్డి తదితరులు

చిక్కడపల్లి, జూన్ 9: తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ప్రతిభా లక్ష్మి రచించిన 'చేత(తు)ల్లో ఆరోగ్యం' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పుస్తకం సమాజంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా ఉందన్నారు. మానవ జీవిత కాలం పెరుగుతున్న క్రమంలో ఎదురవుతున్న అనేక దీర్ఘకాలిక జబ్బుల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రమణి, నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

నందిగామ, జూన్ 9: బస్సు ఢీకొని ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. ఈ ఘటన నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన ఆర్టీసీబస్సు హైదరాబాద్ నుంచి కర్ణాటక వెళ్తుంది. నందిగామ బైపాస్ రోడ్డులోని ఎంఎస్ఎన్ పరిశ్రమ సమీపంలో రోడ్డుపై వెళ్తున్న ఓ గుర్తు తెలియని మహిళను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతిరాలి వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

పరీక్ష రాసి వస్తూ.. మృత్యు ఒడిలోకి..

ధారూరు, జూన్ 9 : గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసి ఇంటికి తిరిగి వెళ్తూ బైక్ పై నుంచి కింద పడి పంచాయతీ కార్యదర్శి మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బొంరాస్‌పేట మండలంలోని దేవులనాయక్‌తండాకు చెందిన సుమిత్రాబాయి(32) యాలాల మండలంలోని అచ్యుతాపురం గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు భర్త నెహ్రూనాయక్‌తో కలిసి బైక్‌పై వికారాబాద్‌కు వెళ్లింది. ఎగ్జామ్ అనంతరం తాండూరుకు వెళ్తుండగా గట్టేపల్లి తండా సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి కిందపడటంతో తలకు తీవ్రమైన గాయాలై మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

దేవులనాయక్‌తండాలో విషాదం..

బొంరాస్‌పేట : సుమిత్ర మృతి చెందడంతో దేవులనాయక్‌తండాలో విషాదం నెలకొన్నది. కొడంగల్ తాలూకా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు దేశ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు తాండూరు దవాఖానకు వెళ్లి నెహ్రూనాయక్‌ను పరామర్శించారు.

రోడ్డా.. డంపింగ్ యార్డా..

ఆదివారం గాంధీనగర్ ప్రధాన రోడ్డు మురుగునీరు, చెత్తతో డంపింగ్ యార్డుగా మారింది. దీంతో ఈ రోడ్డు మార్గంలో వెళ్తున్న స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/ 42620754
B.Com. E/M DEGREE: (Regular- 12,000/- , Computers/ Applications -15,000/-
B.Sc. (M.S.Cs.) - 15,000/-
Inter MPC, BiPC, MEC, CEC
ADMISSIONS ARE OPEN
The End of Education is Character - Baba

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-327846

WATER PROOFING
★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-333876

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

ITOURS & TRAVELS
★మహదేవ టూర్స్: చార్ ధామ్ యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

PLOT FOR SALE
★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961.
NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో పుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

WANTED
★Male Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary with Accommodation. Qly: Graduation, Age: 35 to 45 yrs. Ph: 8106841115, 8328526544.
NT-97556
★R.T.C. X రోడ్స్ అశోక్ నగర్ బాయ్స్ హాస్టల్ హాస్‌కీపింగ్‌కు, ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119.
NT-2386

WANTED
★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996.
NT-334139
★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

TEACHERS REQUIRED
★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284.
NT-334223

CHANGE OF NAME
★I Kiran Gajbinkar S/o Narsoji Gajbinkar R/O Flat No T2,Plot No 8, Lakshmi Srinivasam Friends Colony, Puppalaguda, Manikonda Dist:RR, in my passport (K6902494) name is mentioned as Kiran Kumar Gajbinkar, as per Aadhar my name is Kiran Gajbinkar both the mentioned name are one and same and belongs to me via affidavit no 11AA986417.
NT-327847

LOST
★I, ZOHRA JABEEN, D/O. KHAJA SHAMSHUDDIN, HNO.4/6, Nacharam, I have lost my Passport while I was traveling ECIL 'X' Road to Nacharam if found call :7995798371
NT-334232

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
చర్లపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125
అమీర్‌పేట్, పెద్దాపురం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205